# ★ రహస్యపు రోగిని ★

అడబాల శ్రీరామ వెంకటసుబ్బారావు

— ० —

నా టెలిఫోను తెల్లవారు జామున రెండుగంటలకు సన్నగా మ్రోగింది. "దయచేసి ఒకసారి రావాలి, మీ రోగి పద్మ ప్రసవపు గదిలో వుంది" అన్నాడు నైట్ సూపర్ వైజర్. "ఒక నిముషం ఆగు" అన్నా తర్వాత "నాకు అటువంటి పేరు గల రోగి లేదు మరో డాక్టరు అయివుండాలి" అని మేడపైకి వెళ్ళాను.

రెండు నిమిషాలలో ఫోను మరల మ్రోగింది. "ఆమె యిప్పుడే యిక్కడకు వచ్చింది మద్రాసు డాక్టరుగారు పంపేరు అందుచే ఆమెను చేర్చుకున్నాం ఆమె మిమ్ములను రమ్మని కోరుతోంది మరివస్తారా" అంది నర్సు.

నేను వెళ్ళాను. ప్రసవపుగదిలో బల్లమీదనున్న పద్మను చూచాను. ఆమెముఖం పద్మంవలె కనబడింది ఆమె బుగ్గలు మిసమిసలాడినవి కండ్లు కలకలలాడినవి తెల్లని తలగడపై నల్లనిజుత్తు అదో అందంగావుంది నేనుతొందరగా బట్టలుమార్చాను ఆమె రూపవతియేగాక విద్యావతిఅని గ్రహించాను గంటలోపల చక్కని అమ్మాయిని కన్నదామె తల్లినిపోలినపిల్ల .అజుట్టు ఆ కళ్ళు.

ఉదయము జన్మపత్రానికి కావలసిన వివరాలను పద్మను అడిగాను ఆమె వెంటనే పూర్తిగా యిచ్చింది చివరకు "అర్ధరాత్రి సమయంలో మిమ్ములను పిలచి నందుకు విచారించు చున్నా" అంది.

* * *

"మద్రాసు డాక్టరు విశ్వేశ్వర్ గారు నన్ను మీదగ్గరకు పంపారు అమ్మాయి సరిగావుందండీ" ఆమెకు తిరిగి స్థిరముగా జవాబిచ్చాను ఒకటి రెండురోజులు గడిచాక డా|| విశ్వేశ్వర్ కు రోగి పేరువ్రాసి ఆమె నియమితచర్య వివరించి ఆమె చెప్పిన ఎడ్రసుతో చురుకైన రోగిని నాదగ్గరకు పంపినందుకు ధన్యవాదాలు తెలుపుతూ లేఖ పంపాను.

ఒకవారం రోజులు ఆమె ఆసుపత్రిలో వుంది ఎక్కువమంది రోగులు నావద్దకు వచ్చుటచే నిజంగా ఆమె ప్రత్యేకతను తెలుసుకోలేక పోయాను ఆమె ఎల్లప్పుడూ సంతోషంగా వుండేది ఆమెకండ్లనుచూస్తే డాక్టర్లకు ఎక్కడలేని ఆనందము ప్రేమకలుగకమానదు తల్లులుతమపిల్లలను చూచుకున్నట్లుగా ఆమెను చూచిపోయేవారు లేరు ఆమె చాల తెలివి తేటలుగా మాట్లాడేది ఆమెబల్లమీద మంచిపుస్తకాలుండేవి ఆమెకుముఖ్యంగా చంటిపిల్లల నర్సుల బొమ్మలను గీయడంఅంటే సరదా ఆమెవేసినపూలగుత్తే నిపుణత్వానికి నిదర్శనము-

తన నేర్పరితనాన్ని గురించి చెప్పకోదు. ఆమె డాక్టరు విశ్వేశ్వర్ కు తెలిసిన సినిమా లోకంలో మనిషి అని. యీ విషయం వెల్లడి కాకుండా వుండాలని నా దగ్గరకు వచ్చిందని నిశ్చయంచేసుకొన్నాను అందుచే గుర్తులు తీసుకోవద్దని కోరిన ఆమెమాటను కాదనలేక పోయాను

ఆమె నాబిల్లుతీసిగి డబ్బుపూర్తిగా చెల్లించింది ఆసుపత్రి బిల్లుకూడా అట్లాగేకట్టింది మూడు నాలుగు వారాలలో నాకు మంచిస్థలం దొరికినప్పుడు అమ్మాయికొరకు మనిషిని పంపుతానని చెప్పి అంతవరకు చంటిపిల్ల జాగ్రత్త కోసం పెద్ద డిపాజిట్ వదలి వెళ్ళింది.

ఆమె వెళ్ళిన రెండురోజులకే డా|| విశ్వేశ్వర్ వద్దనుండి ఉత్తరంవచ్చింది "నేను మీ ధన్యవాదాలను స్వీకరించలేను. ఈ సందర్భమున మీరువ్రాసి;

పేరుగలరోగిని నేనుపంపలేదు మీరిచ్చిన ఎడ్రసు ప్రకారం మద్రాసులో ఏవీధీలేదు" అనివ్రాశారు తర్వాత నిజంగా ఆశ్చర్యపడ్డాను...

ప్రతిరోజు ఆచంటిపిల్లను చూస్తున్నాను మూడువారాలుపోయాక నేను ఆసుపత్రిలో లేనిసమయంలో పద్మ వ్రాసియిచ్చిన కాగితం చూపి ఆ పిల్లను ఒకామె తీసుకొని వెళ్ళింది పిల్లపై అధికారం తల్లికేగావుంటూ నాబాధ్యత తీరింది నేను ఆసంగతంతా మరిచిపోవడానికి ప్రయత్నించాను కాని ఆరహస్యం కుతూహలపరచి కొన్నాళ్ళకు అసలుసంగతి తెలియచేసింది లోకులు కాకులన్నారుగా

మరిఆరు నెలలకు ఒకగ్రామం వెళ్ళాను అచ్చటితని పూర్తిఅయ్యాక నేనుబసచేసిన హోటల్లో కూర్చుని హోటలు యజమాని దారినిపోయే బాటసారులగురించి చెప్పే విషయాలు వింటున్నాను ఆగారిపోతున్న అరుణకాంతిలో మేమువీధివైపు చూస్తున్నాము-

అకస్మాత్తుగా కొందరువచ్చి మా ముందు ఆగారు అందులో కొన్నినెలలక్రిందటి నా రహస్యపు రోగిని నాముందు ఉండడం చూచి ఆశ్చర్యంతో కూలబడ్డాను ఆకండ్లు . ఆముఖం ఆజుట్టు...అదే పద్మ ఆమెకొంతసేపటికి నన్ను చూచింది చేయిఅడ్డం పెట్టుకొని తల ప్రక్కకు త్రిప్పుకొని తొందరగా ముందుకు వెళ్ళింది-

"ఆమెను ఎరుగుదురా" అంటూ మొదలు పెట్టాడు హోటలు యజమాని-

"ఆమె అప్పారావు కవలపిల్లలలో ఒకతె వారు పుట్టినప్పటినుండి యిక్కడే వుంటున్నారు ఆమెమిమ్మలను ఎరుగుననుకుంటాను దారినివెళ్ళుతూ మిమ్మలనుచూసిసిగ్గుపడింది కవలలు యిద్దరూ ఒకేలాగవుంటారు ఒకరినిచూచి ఒకరనుకోవడం జరుగుతుంది ఇప్పుడు వెళ్ళిన ఆమె లీల ఇంకో ఆమె సుశీల. సుశీలకు బుగ్గమీద మచ్చవుంటుంది సామాన్యంగా దానివల్లే గుర్తించడం జరుగుతుంది సుశీలకు పెళ్ళిఅయింది కానిలీలకు కాలేదు. కారణం తెలియదు డబ్బుఉన్నవాళ్ళు ఎన్నోఆలోచించి వివాహంచేసుకుంటారు.

"వును ఛలా కి పిల్లలాకనబడుతుందే ఆమె గురించి చెప్పండి" అన్నాను.

"బాగుంది అదొక రహస్యం. సుశీలకు ఒక రెండేండ్ల అమ్మాయి వుండేది చంద్రబింబమువంటి ఆముఖంచూచి మురిసిపోయేవారు. అక్కచెల్లెళ్ళు. ఈలీల సుశీలయింట్లోనే ఉండేది ఎంతో సాంఘిక సేవచేసేది ఒకరోజున ఎక్కడికో బయలుదేరుతూ కారువెనుకకు నడిపింది దురదృష్టవశాత్తు వెనుక నేనున్న రెండేండ్ల పిల్ల కారుక్రిందపడి చనిపోయింది.

అదిలీల తప్పుకాదు—కారువెనుకవున్నపిల్లను ఎవరు చూడలేదు కాని లీలఅదికొంచెము భయంకరంగా తీసుకొని ఎల్లప్పుడూ ఏడ్చేది సుశీల మరల చిన్నఅమ్మాయిని సంపాదించలేదు

చివరకు—నాలుగు నెలలఅయినతరువాత లీల బొంబాయి వెళ్ళింది అక్కడ శిల్పశాస్త్రం ఒక సంవత్సరం పాటు చదివింది క్రొద్దినెలల క్రిందటే యిక్కడకు వచ్చింది సుశీల, సుశీలభర్త యిప్పుడు యిక్కడవుండుట లేదు బదిలీఅవడంవల్లదూరంగా వెళ్ళారు ఇక్కడకులీల చక్కనిపిల్లతో వచ్చింది ఆపిల్లవారు పోగొట్టుకొన్న పిల్ల వలెవుంది" అన్నాడు-

"అదొక అద్భుతం పోయినపిల్లను మరచిపోవడానికి మరొకపిల్లను సృష్టించివుంటాడు విధాత" అన్నాడు

"ఆమెపిల్లను వదలివుండలేదు అందరూ ఆపిల్ల ఆమపిల్లని అనుకుంటున్నారు" నాకు ఒక క్షణంశ్వాస ఆడలేదు.

"ఆమె వెనుకకు తిరిగివచ్చినప్పుడు కలుసుకొందురు గాని. ఆమెకొత్తవారిని ఆహ్వానించడం అలవాటు అన్నాడు-

"అక్కరలేదులెండి అలసిపోయాను గదికి వెళ్ళి విశ్రాంతి తీసుకుంటాను" అని వెళ్ళిపోయాను.